


# ప్రక్షాళిత

## కొండ్రెగుల శ్రీనివాసరావు

సౌజన్య బాధతో మెలికలు తిరిగిపో సాగింది.

వెన్నులో మొదలైన నొప్పి, క్రమంగా పొత్తికడుపుకి పాకేసరికి బాధ భరించటం ఆమెవల్ల కావటం లేదు.

కడుపు అంతా బిర్రబిగుసుకుపోతోంది. పురిటి నొప్పులు ప్రారంభమైనట్లున్నాయి. తొలిచూలు కావటంవల్ల కాన్పుపట్ల పెద్దగా అవగాహన లేదామెకు.

మంచమ్మీద అట్నుంచి ఇటువైపుకి వత్తిగిల్లుతూ 'అత్తయ్యా...' పిలిచింది.

వంటపనిలో నిమగ్నమైయున్న పార్వతమ్మ వడివడిగా నడచి వచ్చింది కోడలు దగ్గరకి.

'అత్తయ్య... నాకు కడుపులో చాలా నొప్పిగా ఉంది' చెప్పింది పంటిని బిగపెడుతూ.

పార్వతమ్మ గుండె గుభేల్మంది.

కోడలుకి ప్రసవ సమయం ఆసన్నమైందని గ్రహించిందామె... సాయానికి ఇరుగుపొరుగు వాళ్ళెవర్నయినా పిలుద్దామనుకుంది. అంతలోనే ఆ ఆలోచనని విరమించుకుంది. ఏం చేయటానికి పాలుపోవటం లేదు. కాళ్ళూ చేతులూ ఆడటం లేదు.

నిస్సహాయంగా గోడ గడియారం వంక చూసింది పార్వతమ్మ.

అయిదు నిమిషాలు తక్కువ అయిదు. పావు గంటలో కొడుకు వచ్చేస్తాడు. గుండెలు నిండుగా ఊపిరి పీల్చుకుంది ఆమె.

'సౌజన్య... బాబు వచ్చేవేళ అయింది. పది నిమిషాలు ఎలాగో ఓపిక పట్టు తల్లీ! ఈలోగా కషాయాన్ని మరిగించి తెస్తాను' చెప్పి వంటింట్లోనికి నడిచింది.

సౌజన్యకి పురిటి నొప్పులు మరింత ఎక్కువయినాయి.

ఆమె విలవిలలలాడి పోతూంది. బాధతో అల్లాడి పోతూంది.

కషాయాన్ని చల్లార్చి గ్లాసులో పోస్తున్న పార్వతమ్మ వీధిలో చప్పుడైతే తొంగి చూసింది.

స్కూటర్ స్టాండు వేస్తూ కుమార్ కనిపించాడు.

'అదిగో అబ్బాయి వచ్చేశాడు. సౌజన్య నువ్వు కషాయాన్ని తాగేసేయ్. హాస్పిటల్కి బయల్దేరుదాం!' చెప్పింది పార్వతమ్మ.

సౌజన్య మంచమ్మీద లేచి కూర్చొని గ్లాసుని చేత్తో అందుకుంది.

కుమార్ వడివడిగా లోపలికి వచ్చాడు.

'సౌజన్యకి వంట్లో బాగాలేదు. నొప్పులు మొదలయ్యాయి. హాస్పిటల్కి తీసుకువెళ్ళాలి.' చెప్పింది పార్వతమ్మ కొడుకుతో.

గాబరాగా భార్యవంక చూశాడు కుమార్.

'అక్కావాళ్ళకి కబురు చెప్పండి. హాస్పిటల్‌కి వచ్చేయమని.' భర్తతో చెప్పింది సౌజన్య.

'అమ్మా... అయితే సౌజన్యని తీసుకుని నువ్వు హాస్పిటల్‌కి వచ్చేయ్! నేను వదినావాళ్ళకి కబురు చెప్పి, వాళ్ళని అట్నుంచి అటే తీసుకుని వచ్చేస్తాను. మీరు బయల్దేరండి త్వరగా మిమ్మల్ని ఆటో ఎక్కించి వెళ్తాను.' చెప్పాడు కుమార్.

'బాబూ! కాస్త కాఫీ అయినా తాగి వెళ్లవుగాని ఉండు.' వెనుక నుంచి పిలిచింది పార్వతమ్మ.

'ఇప్పుడేం వద్దమ్మా... బయట ఎక్కడైనా తాగొచ్చులే! ముందర మీరు త్వరగా బయల్దేరండి.' చెప్పాడతడు.

పార్వతమ్మ వుంటనే రెండు పాత చీరలు, మంచిది ఓ కాటన్ చీర, బెడ్‌షీటొకటి, ఫ్లాస్క్, రెండు గ్లాసులూ, బ్యాగులో సర్దింది. కొడుకు వారం క్రితం ఖర్చులకోసమని ఇచ్చినటువంటి వెయ్యి రూపాయిలూ మొలన దోపుకుని బయల్దేరింది.

తల్లీ, భార్యని తీసుకుని మెల్లగా రోడ్డుమీదకు నడిచాడు కుమార్. అటువైపు వెళ్తున్న ఆటోని ఆపి ఎక్కడికి వెళ్ళాలో చెప్పాడు.

'పదిరూపాయిలివ్వండి.' చెప్పాడు ఆటోవాడు.

'ఎనిమిదిస్తాను' బేరం ఆడింది పార్వతమ్మ తన సహజధోరణిలో.

'అట్నుంచి మాకు పాసింజర్స్ దొరకరమ్మ' చిన్నగా నవ్వుతూ చెప్పాడు ఆటో డ్రైవర్.

'సర్లే పద..' అంది పార్వతమ్మ.

'సౌజన్య మీరు జాగ్రత్తగా వెళ్ళండి. అరగంటలో నేనొచ్చేస్తాను.' చెప్పాడు కుమార్.

ఇద్దరు ఆడాళ్ళూ ఎక్కేక ఆటో బయల్దేరింది.

ఆ నర్సింగ్‌హోమ్ చేరేక తెలిసిన నర్స్ ఒకామె ఎదురుగా వచ్చి సౌజన్య చేతినందుకుని మెల్లగా నడిపిస్తూ థియేటర్‌లోనికి తీసుకువెళ్ళింది. ఓ.పి.లో ఉన్న లేడీ డాక్టర్ వడివడిగా ఆ గదిలోనికి నడిచి బెడ్‌మీద సౌజన్యని పరుండబెట్టి పరీక్షలు చేసింది.

'ప్రాబ్లమ్స్ ఏమీ లేవు... డెలివరీ టైమే... ఇంజక్షన్ చేస్తాను. గంటా గంటన్నరలో కాన్పు అయిపోవచ్చు.' చెప్పింది డాక్టర్.

పార్వతమ్మ చిన్నగా నిట్టూర్పు విడిచింది. బయల్దేరిన దగ్గర్నుంచి దేవుళ్ళందరికీ మొక్కుతూనే ఉంది. ఎలాంటి అనర్థం జరగకుండా కాన్పు సాఫీగా జరిగిపోవాలనీ, పండంటి మనవుడు పుట్టాలనీ, తల్లీబిడ్డా క్షేమంగా ఉండాలనీ, పదే పదే దేవుళ్ళందర్నీ స్మరిస్తూ వేడుకుంటూనే ఉంది ఆమె.

పార్వతమ్మని బయట కూర్చోమని డాక్టర్ చెప్పటంతో ఆమె విజిటర్స్ రూమ్‌లోనికి నడిచి అక్కడ కూర్చొని కొడుకు రాక కోసం ఎదురు చూడసాగింది. అరగంటలో వచ్చేస్తానన్న కుమార్ రెండు గంటలు గడిచినా రాకపోయేసరికి పార్వతమ్మలో ఆదుర్దా ఎక్కువవసాగింది.

ఇంతలో నర్స్ వచ్చి 'మగపిల్లవాడు పుట్టాడు. టైము ఏడు నలభై ' అని చెప్పటంతో పార్వతమ్మ ముఖం ఆనందంతో వెలిగిపోయింది. ఆ ఆనందానుభూతుల్లో కొంతసేపు తేలాడి, తల్లీ బిడ్డనీ చూడటానికని గదిలోనికి నడిచింది.

సౌజన్య నీరసంగా పడుకుని ఉంది.

పక్కనున్న పసికందులో తన కొడుకు పోలికల్ని చూసుకుంటూ ముచ్చటపడింది పార్వతమ్మ. కనులారా మనవుడ్ని చూసుకుంటూ మురిసిపోయింది.

సౌజన్య కనురెప్పలు భారంగా పైకెత్తి 'మీ అబ్బాయి ఇంకా రాలేదా?' అడిగింది పార్వతమ్మను.

'లేదమ్మా... వాడి గురించే చూస్తున్నాను. వాడూ రాలేదు. మీ అక్కాబావలు కూడా రాలేదు.'

ఇలాంటి టైములో భార్య ప్రక్కన భర్త చూడొద్దా ఏమిటి? అతగాడు ఈ పని ఆ పని అని ఎక్కడెక్కడ తిరుగుతున్నాడో... పురుడు పునర్జన్మతో సమానమంటారు. ప్రతీది విడమర్చి చెబితోగానీ ఆ మెద్దుమొహానికి అర్థం కాదు. సౌజన్యకి భర్తమీద కోపం ముంచుకొచ్చింది.

సౌజన్య అక్క, చెల్లెలు దగ్గర సాయానికి ఓ అడుగు ముందరే రావొచ్చుకదా అని పార్వతమ్మ తనలో తానే అనుకున్నది.

ఫాస్క్ పుచ్చుకుని కాఫీకని బయల్దేరిన పార్వతమ్మకి వరండాలో సౌజన్య వాళ్ళ అక్క ఎదురైంది. వచ్చీరాగానే 'అత్తయ్య...' అంటూ పార్వతమ్మను పట్టుకుని బోరున ఏడ్చేసింది ఆమె.

పార్వతమ్మ విస్తుపోయింది.

'ఏం కాలేదమ్మా... పండంటి బిడ్డడు పుట్టాడు.. కాన్పు తేలికగానే అయిపోయింది. నువ్వేం దిగులుపడకమ్మా...' ఓదార్చిందామెను.

ఆమె కాసేపటికి తేరుకుని -

'అమ్మ గుర్తొచ్చింది... చెల్లికీ నాకూ ఎవరున్నారు కనుక.. అత్తయ్యా సౌజన్యకిప్పుడు బాగానే ఉంది కదూ..' అడిగింది కళ్ళు తుడుచుకుంటూ...

'బాగానే ఉందమ్మా... అదిగో కనిపించే ఆ గదిలోనే ఉన్నారు. మువ్వెళ్ళు ఈలోగా నేను కాఫీ పట్టుకొస్తాను.' చెప్పి బయల్దేరింది పార్వతమ్మ.

తలుపు తీసుకుంటూ రూమ్‌లోనికి అడుగుపెట్టిన అక్కను చూసింది సౌజన్య.

'ఇప్పుడా రావటం...' అడిగింది కాస్త

## దేవుడిపై నమ్మకం ముఖ్యం!

దేవుడున్నాడా లేడా అనేది ఎవ్వరూ సరిగా చెప్పలేరు. ఇందుకు కారణం దేవుడు స్వయంగా వచ్చి ఎవరికీ కనిపించడు కాబట్టి. ఒకవేళ ఆయన ఏదైనా రూపంలో మనకు కనిపించినా ఆయనే దేవుడని తెలుసుకోలేము. దేవుడనేది కేవలం నమ్మకం మాత్రమే. ఆ నమ్మకమే మనల్ని ధర్మపథాన నడిపించడంలో తోడ్పడుతుంది. దేవుడు ఉన్నాడు అని భావించడం వలన మన జీవితం ఒడిదుడుకుల పాలు కాకుండా ఉంటుంది. మనుషుల్ని నిరాశా నిస్పృహల నుంచి కాపాడే ఒక శక్తి దేవుడు. దేవుడున్నాడన్న నమ్మకం మనకుంటే ఆయన స్వయంగా వచ్చి మేలు చెయ్యకపోయినా అనుకున్నపనిని సాధించగలిగే ఆత్మవిశ్వాసం మనకు కలుగుతుంది. అందుకే మానవ ప్రయత్నం లేనిదే దేవుడు కూడా ఏమీ చేయలేడని అంటూ ఉంటారు. దేవుడు వచ్చి స్వయంగా చేయకపోయినా మన అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి మనలో ఆత్మవిశ్వాసం అనే బీజాన్ని నాటతాడు. దేవుడున్నాడన్న ధైర్యం మనలో కలిగితే ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనగలుగుతాము. ఎందు కంటే దేవుడిపై భారం వేసి మనం చేయగలిగినదంతా చేస్తాము. విజయం సాధిస్తామన్న ఆశ దేవుడి కారణంగానే కలుగుతుంది. దేవుడు లేడు అని భావిస్తే చేయగలమో లేదో అన్న సందేహం కలుగకమానదు. మనలోకి శక్తిని, ఆత్మ విశ్వాసాన్ని బయటకు తేవడానికి



కలిగే నమ్మకమే దేవుడు. దేవుడున్నాడన్న నమ్మకం ముఖ్యం. దేవుడున్నాడన్న నమ్మకంతోనే కదా నాగరికత ఎంతగా భారతదేశంలో నాటుకుపోయినప్పటికీ నానాటికీ భక్తుల సంఖ్య పెరుగుతోందే తప్ప తరగడం లేదు. దీన్ని బట్టి దేవుడిపై నమ్మకం ప్రజల్లో సన్నగిల్లడం కాదు ఇంతకు ముందు కంటే ఇంకా పెరిగిందని అర్థం అవుతోంది. **- భారతి**

నిష్ఠూరంగా.

'మా బావ సమయానికి లేరు... అందుకే కాస్త ఆలస్యమైంది. నీకెలా ఉంది?'

'ఏర్లేదు. కానీ వళ్ళంతా బాగా నొప్పిగా ఉంది. అన్నట్టు మీ మరిదిగారెక్కడ?' అడిగింది సౌజన్య.

'ఏదో అర్జెంట్ పని అన్చెప్పి నన్ను ఆటో ఎక్కించి వెళ్ళారు వాళ్ళిద్దరూ... వచ్చేస్తారు అరగంటలో...' చెప్పింది మొహం అటువైపు తిప్పుకుంటూ, ఆమెకి దుఃఖం ఆగటం లేదు. సౌజన్య చూడకుండా పైటచెంగుతో కళ్ళొత్తుకుంది.

రాత్రి తొమ్మిది దాటేక సౌజన్య బావ వచ్చాడు. అతనితోపాటు ఆ వీధిలోనివారు పదిమందిదాకా వచ్చి సౌజన్యని పరామర్శించారు.

'ఆయనేరి?' సౌజన్య బావని అడిగింది.

'వచ్చేస్తాడు పది నిమనిషాల్లో..' చెప్పాడు అతడు.

ఏదో అడగబోయి అంతలోనే ఆగిపోయింది సౌజన్య.

అందరూ గదిలోంచి బయటకొచ్చి గుమిగుడారు. చిన్న స్వరంతో భార్యకి చెప్పసాగేడు అతడు.

'పోలీసులు కేసు నమోదుచేసి బాడీని మార్చురీకి పంపించారు. అదంతా పూర్తి అయినదాకా మేమంతా అక్కడే ఉండి వచ్చాము. పోస్టుమార్టం, శవపంచనామా జరిగేకగానీ బాడీని మనకు అప్పగించరు. అంత్యక్రియలు రేపు సాయంత్రానికే జరుగుతాయి. చాలా దురదృష్టకరమైన సంఘటన.. ఒక వైపు జననం.. రోవైపు మరణం.. ఏవి ఏమైనా ఈ సంగతి ఆడాళ్ళిద్దరికీ తెలియనివ్వకుండా ఉంటే మంచిది...'

భర్త చెబుతున్నంతసేపు నోట్లో చెంగు కుక్కుకుని రోదిస్తూనే ఉంది సౌజన్య అక్క.

ఆ రాత్రంతా ఎవరెవరో దూరపు బంధువులూ, స్నేహితులూ, అంతా సౌజన్యని చూడటానికి వస్తూనే ఉన్నారు. వాళ్ళ ప్రవర్తనా సానుభూతి చూస్తూంటే సౌజన్య మనస్సెందుకో కడు శంకించసాగింది.

అర్ధరాత్రి పార్వతమ్మకి ఆ కబురు ఎలా తెలిసిందో మరి కెవ్వున అరుస్తూ కోడలు దగ్గరకు పరుగుతీసింది.

'అమ్మా... సౌజన్య... మన కుమార్ చనిపోయాడట! నా కొడుకు చచ్చిపోయాడట! అయ్యో తల్లీ.. ఎంత కష్టం వచ్చిందే మనకు... కొడుకు ఇంటికొచ్చి గ్లాసెడు మంచినీళ్ళు అయినా తాగకుండా వెళ్ళాడే.. వెళ్ళినవాడు వెళ్ళినట్లే తిరిగిరాలేదే.. అయ్యో.. అయ్యయ్యో.. ఆ దిక్కుమాలిన లారీ చక్రాలుకి నా కొడుకే కావల్సి వచ్చాడా... మన గతేం కాను.. వాడిమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాననీ... నా ఆశలన్నీ అడియాసలు చేసి వెళ్ళిపోయాడే... అయ్యో.. నా తల్లీ.. పురిటినెత్తురు కూడా ఆరని పసికందు అప్పుడే అనాథ అయిపోయాడు కదే.. అయ్యో.. ఏమిటి దారి... నా గతేం కాను...' గుండెలవిసేలా రోదిస్తోంది పార్వతమ్మ.

విన్న వాస్తవం విస్ఫోటనమై ఎదని తాకినప్పుడు మెదడు మొద్దుబారిపోయి శిలా ప్రతిమలా ఉండిపోయింది సౌజన్య. తరువాత కాసేపటికి సొమ్మసిల్లిపోయిందామె.

పార్వతమప్మ గుండెలె బాదుకుని ఆసుపత్రి దద్దరిల్లిపోయేలా రోదిస్తూనే ఉంది.

* * *

ఆ రోజు పెద్దకర్మ.

వేగుచుక్క ఇంకా పొడవలేదు.

సౌజన్య మూర్తీభవించిన విషాదంలా కూర్చొని ఉంది. ఆమె ఏడ్వటానికి కనీనళ్ళు లేవు. గుండె బద్దలైన రోజునే హరించుకు పోయినాయి అవి. ఇరవై ఏళ్ళకే అన్నీ నిండి పోయినాయి ఆమెకు. వైవాహిక జీవితం కన్ను మూసి తెరిచేలోగానే గడిచిపోయింది. ఆ జ్ఞాపకాలు మాత్రం సుదీర్ఘమై జీవితాంతం వేధిస్తూనే ఉంటాయి.

ఈ పది రోజులలో అనేకసార్లు ఆమె ఆలోచన్లు మరణం వైపు సాగినయి. పేగుబంధం కట్టి పడివేసింది. ఆ ప్రయత్నాన్ని విరమించు కునేటట్లు చేసింది. దాంతో జీవచ్ఛవంలా బ్రతకడం అలవాటు చేసుకోసాగింది.

పార్వతమ్మ పరిస్థితి అయితే ఇక చెప్పనలవి కాదు. రోజుకోసారి డాక్టర్ వచ్చి ఆమెని చూసి వెళ్తున్నాడు.

ఇంకా తెలవారని ఆ సమయాన ఇంట్లో అందరూ మేల్కొన్నారు.

ముత్తయిదువ అయిన బాలింతని వితంతువుగా మార్చే తరుణం అది.

ఆచారం ప్రకారం సౌజన్యకి స్నానం చేయించారు. వంటినిండా పసుపు రాసి స్నానం చేయించారు. పుట్టింటివారు తెచ్చిన చీరె, రవిక,

త్వరలో ప్రారంభం.....


మహిళా లోకానికి మరో కొత్త శీర్షిక!


## ఎంబ్రాయిడరీ & స్టిచింగ్

ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రికలో గత 38 వారాలుగా 'ఫ్యాషన్ డిజైన్' శీర్షికని నిర్వహించిన ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శ్రీమతి పొట్లూరి మంజుల త్వరలో మరో కొత్త శీర్షిక 'ఎంబ్రాయిడరీ & స్టిచింగ్' పాఠకులకు అందజేస్తారు. పాఠకుల ప్రశ్నలకి సమాధానాలు ఇస్తారు. గతంలో లాగే ఉత్తమ ప్రశ్నని పంపిన పాఠకులకి ప్రతి వారం ఒక డ్రస్ ఉచిత బహుమతిగా అందజేస్తారు.

ఎంబ్రాయిడరీ & స్టిచింగ్‌పై పాఠకులు తమ ప్రశ్నలని ఈ క్రింది చిరునామాకి పంపగలరు.

శ్రీమతి పొట్లూరి మంజుల, అమెజాన్ బొటిక్,
శ్రీ దుర్గా భవానీ కాంప్లెక్స్, సత్యం థియేటర్ ఎదురుగా,
అమీర్‌పేట, హైదరాబాదు - 500 016





## ట్వింకిల్ కొత్త వ్యాపారం

నటి (మాజీ అందామా?) ట్వింకిల్ ఖన్నా కొత్త వ్యాపారం ప్రారంభించింది. 'ది వైట్ విండో' పేరుతో ప్రారంభించిన ఈ స్టోర్‌లో అన్ని గృహోపకరణాలుంటాయని ట్వింకిల్ చెప్పింది. అంతేగాకుండా తనకు తెలిసిన సినిమావాళ్ళందరూ తమ వద్దే కొనేలాగ రికమండ్ చేస్తానని తన ముద్దుల భార్యకు హామీ కూడా ఇచ్చాడట అక్షయ్. భర్త హామి తర్వాతే తను వ్యాపారం ప్రారంభించినట్టు ట్వింకిల్ గారాలు పోతూ ప్రారంభోత్సవానికి వచ్చినవారితో అదే పనిగా చెప్పిందట.

గాజులూ, పువ్వులూ, అలంకరించారు. నుదిటను పసుపు రాసి కుంకుమ పెట్టారు. పక్కన దీపాన్ని వెలిగించారు. ఆడాళ్లు ఒక్కొక్కరే వచ్చి దీపం మీద అక్షింతలు జల్లి, సౌజన్యకి కుంకుమతో బొట్టు పెట్టి పక్కకి తప్పుకోసాగారు. ఆమెను ముత్తయిదువగా ఆఖరిసారిగా అయినవాళ్ళందరూ వీక్షించారు.

అది పూర్తి అయినాక సౌజన్యని పెరట్లో బావి దగ్గరకు తీసుకువెళ్ళారు.

అక్కడ ఇంటి చాకలావిడ మిగతా తంతు పూర్తిచేయటానికి సిద్ధంగా ఉంది.

సౌజన్యకి చన్నీళ్ళతో స్నానం చేయించి, పుట్టింటివారు తెచ్చిన తెల్లచీర కట్టారు.

ఆడంగులంతా వచ్చి ఆమె చెంతకు చేరి ఓదార్చారు. అనంతరం సౌజన్యను బావి చప్టామీద నిలుచోబెట్టి చేతులు రెండూ వెనక్కి పెట్టి గాజులు బద్దలకొట్టింది చాకలావిడ.

ఓ వితంతువు ఆమె మెళ్లో తాళి తెంపేసింది.

మరో ఆవిడ తల్లో పూలు నులుపేసి నేలపారేసింది.

ఆ తంతు పూర్తి అయ్యేక సౌజన్య పరుగున తన గదిలోకి వెళ్ళి కుప్పకూలిపోయింది. నేలమీద బోర్లపడి రోదిస్తూనే ఉంది.

* * *

పార్వతమ్మ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. లేచి తిరగటం, కాస్త ఎంగిలి పడటం లాంటి పనులు చేసుకోసాగింది.

కుమార్ కొలీగ్స్ వచ్చి సౌజన్య బయోడేటా తీసుకువెళ్ళారు. ఉద్యోగం తప్పక వస్తుందని ఇన్స్యూరెన్స్, గ్రాడ్యుయిటీ నగదు రెండు మూడు నెలలులోగా వస్తాయని చెప్పి ఊరడించారు వారు.

రేపటి మాటేమిటి? అన్నది పార్వతమ్మను వేధిస్తోన్న సమస్య.

సౌజన్యని పుట్టింటివారు తీసుకువెళ్ళిపోయే ప్రయత్నం ఆమెను అమితంగా కలచివేస్తోంది. తనకి ఒక్కగాని ఒక్క కొడుకు తప్ప ఇంకెవరూ లేరు. ఈ పరిస్థితితో కోడలు ఏం నిర్ణయం తీసుకుంటుందోనన్న శంక ఆమెను మరింత కృంగదీస్తూనే ఉంది.

అనుకున్నట్లుగానే ఇన్స్యూరెన్స్, గ్రాడ్యుయిటీ, ఏక్సిడెంటల్ డెత్ క్లయిమ్ అన్నీ కలిపి అయిదారు లక్షలు పైదాకా వచ్చినాయి. దాంతో బంధు పరివార వర్గమంతా చేరి సానుభూతి కబుర్లు తప్పుదోవ సలహాలు చెప్పి దారి మళ్ళించే ప్రయత్నాలు చేయసాగారు. సౌజన్య అవన్నీ గమనించకపోలేదు. ఆఖరుకి తన తోడబుట్టిన అన్నదమ్ములుకూడా అదే బాటలో నడవటం ఆమెని ఎక్కువగా బాధించసాగింది.

అంతేకాదు 'పుట్టగానే తండ్రిని మింగేశాడు' అనేమాట ఆ నోటా ఈనోటా వింటూనే ఉంది సౌజన్య. రేపటి తమ భవిష్యత్ మాటకన్నా ఇలాంటి ఇతరత్రా సంఘటనలు ఆమెని కలచివేస్తున్నాయి.

ఏ నిర్ణయం తీసుకున్నా బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి అనుకున్నది ఆమె.

ఆ రోజు -

సౌజన్య ఉదయాన్నే లేచి తలారా స్నానం చేసి తెల్లచీర కట్టుకుంది. పిల్లాడ్ని అక్క దగ్గర ఉంచి పార్వతమ్మను తీసుకుని బయల్దేరింది.

అత్తాకోడళ్ళిద్దరూ ఓ బ్యాంకులోనికి వెళ్ళాక సౌజన్య మేనేజర్‌తో మాట్లాడింది. ఇద్దరి పేరున జాయింట్ ఎకౌంట్ ఓపెన్ చేసి అందులో సొమ్ము మొత్తాన్ని దాచింది.

అక్కడ్నించి బయల్దేరి భర్త పనిచేసే కార్యాలయానికి వెళ్ళి అక్కడున్న ఆఫీసర్‌ని కలిసింది.

'నమస్కారం! మీ ఆఫీసులో పనిచేసే కుమార్ భార్య సౌజన్యని. ఈమె మా అత్తగారు' తనకు తానుగా పరిచయం చేసుకుంది. పార్వతమ్మ కూడా రెండు చేతులు జోడించి ఆయనకు నమస్కరించింది.

'కూర్చోండి అమ్మా..' కుర్చీలు చూపిస్తూ చెప్పాడాయన.

ఇద్దరూ కూర్చున్నాక రెండు క్షణాలు మౌనంగా గడిచాక -

'మీ పేపర్స్ హెడ్ ఆఫీసుకి పంపించాము. అట్నుంచి ఆర్డర్స్ రావటానికి రెణ్నెల్లుదాక సమయం పట్టవచ్చు.. మీ క్వాలిఫికేషన్స్‌కి తగిన వేకెన్సీబట్టి ఎప్పాయింట్‌మెంట్ ఆర్డర్ రావటం జరుగుతుంది. కుమార్... చాలామంచివాడు... కలుపుగోలు మనిషి. అందుకే భగవంతుడు తనలో ఐక్యం చేసుకున్నాడు.. అయామ్ వెరీ సారీ.. నా తరఫున నేను చేయవలసిన సహాయ సహకారాలన్నీ తప్పక అందిస్తూనే ఉన్నానమ్మా...' చెప్పాడాయన.

'థాంక్యూసార్! సహాయాన్ని మీరు చేయరని కాదు. నాదో చిన్న అభ్యర్థన సార్! నా పోస్టు ఈ జిల్లాలో ఈ ఊళ్ళోనే కాదు, ఎక్కడయినా పర్లేదు సార్! తక్షణం బయల్దేరి వెళ్ళిపోతాం... నాకు ఈమె ఈమెకు నేను తప్పా మాకెవరూ లేరుసార్! మాకు ఈ ఊళ్ళో ఉండాలని కూడా లేదండీ! ఏ ఊరయినా పర్లేదు.' చెప్పింది సౌజన్య.

'అలా అని మీరో లెటర్ రాసిస్తే ఇవ్వాళే పోష్టు చేస్తాను. సాధారణంగా సొంత ఊరు సొంత గడ్డ అంటుంటారు అందరూ.. ఇలా అయితే ఎప్పాయింట్‌మెంట్ మరింత త్వరగా వచ్చే అవకాశాలున్నాయి...'

సౌజన్య లెటర్ రాసి సంతకం చేసి ఆయనకిచ్చింది.

ఆయన దగ్గర సెలవు తీసుకుని ఇద్దరూ ఇంటి ముఖం పట్టారు.

ఆ రాత్రి -

'అత్తయ్యా! మీతో ఆలోచించకుండా నిర్ణయం తీసుకున్నందుకు నన్ను మన్నించండి. పుట్టగానే తండ్రిని మింగేశాడు అన్న అపవాదు వాడి భవిష్యత్‌నే నాశనం చేస్తోంది. ఆ ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాను. అదీగాకుండా రాబంధుల్లాంటి బంధువుల బారి నుండి కూడా దూరంగా వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నాను. భర్తతోనే స్త్రీకి గుర్తింపునిచ్చే ఈ సమాజం భర్త లేకపోతే ఆమె ఉనికిని గుర్తించటానికి కూడా ఇష్టపడదత్తయ్యా.. అందుకే ఇవన్నీ ఆలోచించి దూరంగా ఎక్కడికైనా పోయి కొత్త జీవితాన్ని ప్రారంభిద్దామనే ఉద్దేశంతోనే అలా చేశాను.'

-చెప్పింది సౌజన్య గద్గదిక స్వరంతో.

పార్వతమ్మ ఆమెవైపు కన్నార్పకుండా చూడసాగింది.

కష్టాలకొలిమి నుంచి ప్రక్షాళింపబడిన ఉక్కుకణికలా కోడలు కనిపించసాగింది.

'అమ్మా సౌజన్యా! నా కూతురులాంటిదానవు. చిన్న వయసులో దేవుడు నీకు కలిగించిన కష్టం సామాన్యమైందేమీ కాదు. చదువుకున్నదానివి. తెలివైనదానివి. నీకలా నచ్చితే అలా చేయితల్లీ... నీ వెంటే నేను కూడా...' చెప్పింది పార్వతమ్మ కళ్ళొత్తుకుంటూ.

*